TELANGANA RISING 2047

T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK


జూలై 2025


Vol. VII, Issue 32


JUL 11



# World Population Day











## SCERT: LIVE




## డిజిటల్ లిటరసీ విద్యా ప్రణాళిక కార్యక్రమం




టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారి ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
JULY 2025
Vol. VII, Issue 32
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



భూగ్రహంలోని పర్యావరణ సమస్యలన్నింటికి మూలకారణమైన జనాభా పెరుగుదలతో పాటు వనరులు కూడా సమతుల్యం అయినప్పుడే ఆకలితో ఉన్న ప్రపంచాన్ని సంతృప్తిపరచగలం. అధిక జనాభా జీవన నాణ్యతను మరింత దిగజార్చుతుంది, సామాజిక, పర్యావరణ అంశాలను ప్రభావితం చేస్తుంది. పోషకాహార లోపం, కాలుష్యం, రద్దీగా ఉండే జీవన పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కొరతతో పాటు సమాజాలలో అంటు వ్యాధులూ ప్రబలుతాయి. కాబట్టి జల సంక్షోభం, భూమి వినియోగం, శిలాజ ఇంధనాలు, వాయు-నీటి కాలుష్యం, వ్యర్థాల ఉత్పత్తి, పునరుత్పాదక శక్తి, స్థిరమైన వ్యవసాయం, నీటి పొదుపు, చదువు, కుటుంబ నియంత్రణ వంటి వ్యవస్థలు సద్వినియోగం కావాలి. వీటన్నింటి దృష్ట్యా ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతి ఏటా జూలై 11 వ తేదీన నిర్వహిస్తున్నారు. నేటి ప్రపంచ జనాభా 8.2 బిలియన్లు. ఈ నేపథ్యంలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళ గురించి అవగాహన పెంచడానికి, అభివృద్ధి, పర్యావరణం, మానవ హక్కుల ప్రమేయాల ఆవశ్యకతను ఈ దినోత్సవం విశదీకరిస్తుంది. అయితే, "న్యాయమైన, ఆశాజనకమైన ప్రపంచంలో యువత కోరుకునే కుటుంబాలను సృష్టించడానికి వారికి సాధికారత కల్పించడం" అనే 2025 ఇతివృత్తాన్ని విజయవంతం చేయడంలో ప్రపంచ సమాజం చేయూతనిస్తుందని ఆశిద్దాం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- ఎస్‌సీఈఆర్‌టీ: డిజిటల్ లిటరసీ విద్యా ప్రణాళిక కార్యక్రమం
- స్ఫూర్తి: థియేటర్ ఆర్ట్స్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ సుచరితతో ముఖాముఖి
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- ఆర్ఆర్‌బీ గ్రూప్-డి పోటీ పరీక్షల పై అవగాహన పాఠాలు
- ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్, ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమాలు
- కరెంట్ అఫైర్స్: జూలై 2025 – ముఖ్యమైన తేదీలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగావకాశాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: శిశువులకు తల్లిపాలే మొదటి ఔషధమా?
- రైతుమిత్ర: వానాకాలంలో కూరగాయల సాగు – సూచనలు
- టి-సాట్ నెట్వర్క్ లో వచ్చే వారం ప్రసార కార్యక్రమాలు


## ఎస్‌సీఈఆర్‌టీ: డిజిటల్ లిటరసీ విద్యా ప్రణాళిక కార్యక్రమం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పిల్లలందరికీ ఒకే స్థాయి విద్యను కల్పించాలనే సద్భావనతో డిజిటల్ లిటరసీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ, కె.వి. శైలజ పేర్కొన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా "డిజిటల్ అక్షరాస్యత పాఠ్యాంశాల అమలు" అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో శైలజ మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదవ తరగతి పాఠ్యాంశాలలో ఎన్నో వైరుధ్యాలను జోడించడం వలన విద్యార్థులు జీవన నైపుణ్యాలు నేర్చుకోగలరని, భవిష్యత్తులో వారికి ఉపయోగపడతాయని వివరించారు. ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ వి. పద్మ ప్రియ మాట్లాడుతూ 1-5 తరగతుల టెక్స్ట్ బుక్స్ లో డిజిటల్ లిటరసీ టూల్స్ ను పరిచయం చేయడం వలన విద్యార్థులు ఎంతో ఆశక్తితో నేర్చుకుంటారని అన్నారు. ఫ్యాకల్టీ సిహెచ్. ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న డిజిటల్ లిటరసీ కార్యక్రమం విజయవంతం కావాలంటే ఉపాధ్యాయులు తార్కిక పద్ధతిలో విద్యార్థులకు బోధించవలసిన అవసరముందని, ఆయా సామర్థ్యాలను పిల్లలకు అలవరచాలని అన్నారు. పై జామ్ ఫౌండేషన్ సభ్యులు ఎస్. శామ్ జోయెల్ డిజిటల్ లిటరసీ పాఠ్యాంశాలను ఎలా బోధిస్తారు, విద్యార్థులు ఏమి నేర్చుకుంటారు, విద్యార్థులలో నైపుణ్యాలు ఎలా అలవడతాయో వివరించారు.

### GENERAL STUDIES

పోటీ పరీక్ష ఏదైనా వాటన్నింటికి సరిపోయేలా పాఠ్యాంశ నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయటంలో టి-సాట్ ప్రసార మాధ్యమం...

Continued on page 03

### RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో గ్రూప్-డి పోస్టులకు గాను నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. దక్షిణ మధ్య రైల్వే ప్రాంతంలో పరీక్షలను వ్రాస్తున్న ఔత్సాహిక...

Continued on page 04

### CURRENT AFFAIRS

టి-సాట్ నెట్వర్క్ ఈవారం ప్రసారం చేసిన కరెంట్ అఫైర్స్ కార్యక్రమాల్లో తేదీలు ప్రాముఖ్యత అనేది ఒకటి, జూలై మాసంలో నిర్వహించబడే వివిధ దినోత్సవాల వివరాలు...

Continued on page 06

### AROGYAMITHRA

బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించడం వలన తల్లీబిడ్డకు శ్రేయస్కరమని, చాలా ప్రయోజనాలు ఉన్నాయని, నియోనటాలజీ క్లినికల్ డైరక్టర్, సీనియర్...

Continued on page 08

### RAITHUMITHRA

శీతాకాలంలో పండించే క్యారెట్, బీట్ రూట్, క్యాబేజీ, కాలీఫ్లవర్ కాకుండా మిగిలిన కూరగాయలు, ఆకుకూరలు వానాకాలంలో పండించవచ్చని వ్యవసాయ నిపుణులు...

Continued on page 09

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## స్ఫూర్తి: థియేటర్ ఆర్ట్స్ గోల్డ్ మెడలిస్ట్ డా. సుచరితతో ముఖాముఖి





భరత నాట్యం, వయోలిన్ పై పట్టు, కరాటే, తై కొండో లో బ్లాక్ బెల్ట్, సినీ కళాకారిణి, థియేటర్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడలిస్ట్ ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలి, వృత్తిరీత్యా అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ సుచరిత తో ముచ్చటించడం జరిగింది ఈ వారం స్ఫూర్తి కార్యక్రమంలో. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాన్ని విద్యావంతుల్ని చేయడంలో థియేటర్ ఆర్ట్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, తాను ఈ రంగంలో రాణించడానికి తన పితృవర్యులు డాక్టర్ వ్యాస్ ప్రోత్సాహమే ప్రధాన కారణమని అంటారు. తాను చిన్న పిల్లలకు డబ్బింగ్ చెప్తుంటానని, సినిమాలలో లీడ్ క్యారక్టర్స్ చేస్తున్నానని అన్నారు. మన సంస్కృతి, ఆచారాలు, వ్యక్తిత్వ నిర్మాణం, క్రమశిక్షణ అలవడటం వంటివి థియేటర్ ఆర్ట్స్ వల్లనే సాధ్యమవుతుందని సుచిత్ర పేర్కొన్నారు. తాను ఎలక్ట్రానిక మీడియాలో తెలుగు నాటకరంగం తీరుతెన్నులపై పిహెచ్‌డి చేసి పట్టా పొందానని అన్నారు. ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించి అనేకమంది కళాకారులను తీర్చిదిద్దుతున్నానని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు – జులై 07

- భారత్ కు చెందిన ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు మహేంద్రసింగ్ ధోని జననం – 1981
- ప్రపంచ చాక్లెట్ రోజు
- ప్రముఖ స్వాంతంత్ర్య యోధుడు కళా వెంకటరావు జననం – 1900
- చిత్ర దర్శకుడు ఎ.మోహన్ గాంధీ పుట్టినరోజు – 1947
- బోరిస్ బెకర్ అతి చిన్న వయసులో తన 17వ ఏట వింబుల్డన్ (టెన్నిసు ) లో గెలిచాడు – 1985
- తెలుగు రంగస్థల మరియు సినిమా నటుడు మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి జననం – 1914
- అనిల్ బిస్వాస్ (సంగీత దర్శకుడు) పుట్టినరోజు – 1914

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు




పోటీ పరీక్ష ఏదైనా వాటన్నింటికి సరిపోయేలా పాఠ్యాంశ నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయటంలో టి-సాట్ ప్రసార మాధ్యమం ముందుంటుంది. ఈ నేపథ్యంలో జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన శిక్షణా కార్యక్రమాలను రూపొందించింది. గతవారం ప్రసారాలలో జనరల్ నాలెడ్జ్ కు సంబంధించి ఇండియాలో పండుగలు, భౌగోళిక అంశాలు, స్పేస్ క్రాఫ్ట్స్ అండ్ స్పేస్ మిషన్స్ మొదలైన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్యూర్ మ్యాథ్స్ లో ప్రోగ్రెషన్, స్క్వేర్ రూట్స్ అండ్ క్యూబ్ రూట్స్ లాగరిథమ్స్, అనాలజీ వంటి అంశాలపై తర్ఫీదునిచ్చారు. సామాజిక వెలి సబ్జెక్టులో వెట్టి చాకిరి, ఫ్లోరోసిస్, రీజనలిజమ్, టెర్రరిజమ్ కార్యక్రమాలు ప్రసారం అయ్యాయి. తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీ, సామాజిక చైతన్యం, సాహిత్య రూపాలు, సహాయ నిరాకరణ ఉద్యమం మొదలైన అంశాలను నిపుణులు వివరించారు.

"విజయం అంతిమ లక్ష్యమూ కాదు, ఓటమే అంతిమమూ కాదు, రెండూ మనలోని బలానికి నిదర్శనం" – అబ్రహాం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES


| |
|---|
| General Knowledge - Festivals of India (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Progression (Part-2) (శ్రేఢులు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Srikrishna Committee \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Bonded Labour (వెట్టి చాకిరి) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Knowledge - Festivals of India (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Square Roots and Cube Roots \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Fluorosis (ఫ్లోరోసిస్) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Telangana Udyamamlo Athma Hatyalu \| General Studies for All Competitive Exams |
| Pure Maths - Logarithms (సంవర్గమానాలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - సామాజిక చైతన్యం \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Communalism (మతతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Knowledge - Telangana Geographical Indications \| General Studies for All Competitive Exams |
| General Knowledge - Space Crafts and Space Missions \| General Studies for All CE \| T-SAT |
| Verbal Reasoning - Analogy (అనాలజి) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Social Exclusion - Regionalism (ప్రాంతీయతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement \| తెలంగాణ ఉద్యమంలో సాహిత్య రూపాలు - సాంస్కృతిక భావనలు \| GS for all CE \| T-SAT |
| General Knowledge - Governament Schemes (ప్రభుత్వ పథకాలు) \| General Studies for All CE \| T-SAT |
| Verbal Reasoning - Alphabet & Number Test \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Terrorism (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - సహాయ నిరాకరణ ఉద్యమం \| General Studies for All Competitive Exams |
| Social Exclusion - Terrorism (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - సకల జనుల సమ్మె \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Coding & Decoding (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Knowledge - External Points Of India, Nicknames Of Rivers \| General Studies for All CE \|TSAT |

"కోపం మాటల్లో ఉండాలి. మనసులో కాదు. ప్రేమ మాటల్లోనే కాదు. మనసులోనూ ఉండాలి" – రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఆర్ఆర్బీ గ్రూప్–డి పోటీ పరీక్షల పై అవగాహన పాఠాలు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో గ్రూప్–డి పోస్టులకు గాను నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. దక్షిణ మధ్య రైల్వే ప్రాంతంలో పరీక్షలను వ్రాస్తున్న ఔత్సాహిక అభ్యర్థులను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ శిక్షణా కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది. గతవారం ప్రసారమైన కార్యక్రమాలలో లాజికల్ రీజనింగ్ లో సిలోజిజమ్, స్టేట్మెంట్, డెసిజన్ మేకింగ్ పాఠ్యాంశాలు ప్రసారం కాగా, సైన్స్ అండ్ టెక్నాలజీలో భాగంగా రోబోటిక్స్, డిఫెన్స్ సెక్టార్ అంశాలను నిపుణులు వివరించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అంశంలో భాగస్వామ్యం, శాతాలు, లాభనష్టాలు మొదలైన పాఠాలను సమగ్రంగా వివరించడం జరిగింది. ఇండియన్ పాలటీలో భాగంగా షెడ్యూల్, ప్రియాంబుల్, యూనియన్ అండ్ ఇట్స్ టెర్రిటోరిస్, ఇండియన్ సిటిజన్షిప్ మొదలైన అంశాలను నిపుణులు పరీక్షలో రాబోయే వివిధ ప్రశ్నలను ఉదహరిస్తూ వివరించారు.

# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group - D \| Logical Reasoning - Syllogism (Part-1) \| T-SAT |
| RRB Group D - General Science, Science & Technology - Nano Technology (సూక్ష్మ సాంకేతికత) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Partnership (Part-1) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Schedule \| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Syllogism (Part-2) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Robotics (రోబోటిక్స్) (Part-1) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Partnership (Part-2) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Preamble \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Robotics (రోబోటిక్స్) (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Statement - Assumption \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Percentages (శాతాలు) (Part-1) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Union and Its Territories \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Robotics (రోబోటిక్స్) (Part-3) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Percentages (శాతాలు) (Part-2) \|\| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Statement - Assumption \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Indian Citizenship \| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Statements Conclusion (ప్రకటనలు - తీర్మానాలు) \| T-SAT |

"నీ జీవితమే నీకు గురువు ఎందుకంటే అది నీకు నిరంతరం పాఠాలు నేర్పుతూనే ఉంటుంది" – బ్రూస్లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| RRB Group D - General Science - Science & Technology - Defence Sector (Part-1) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (లాభం&నష్టం) (Part-1) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Fundamental Rights (Part-1) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Defence Sector (Part-2) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (లాభం&నష్టం) (Part-2) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Fundamental Rights (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Verbal Reasoning) - Decision Making \| T-SAT |


## చరిత్రలో ఈ రోజు – జులై 08

- పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు జన్మదినం – 1914
- భారత క్రికెట్ క్రీడాకారుడు సౌరవ్ గంగూలీ పుట్టినరోజు – 1972
- భారత మాజీ ప్రధాని చంద్ర శేఖర్ మరణం – 2007
- ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జన్మదినం – 1949
- తొలితరం తెలుగు భావకవి. నాయని సుబ్బారావు మరణం – 1978
- జవహర్‌లాల్ నెహ్రూ ప్రపంచంలోని అతిపెద్ద భక్రా నంగల్ జల విద్యుత్ ప్రాజెక్టు కాలువను పంజాబ్‌లో ప్రారంభించారు – 1954
- కడియం శ్రీహరి పుట్టినరోజు (తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి) – 1952
- బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చేతన్ ఆనంద్ పుట్టినరోజు – 1980
- సినీ నటి రేవతి పుట్టినరోజు - 1966

## ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్, ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమాలు




ఆవిష్కరణలు ఏవైనా మనిషి మెదడులోంచి పుట్టుకొచ్చినవే. వాటికి ప్రకృతి, సమాజంలోని ఎన్నో అంశాలు ప్రభావితం చేస్తాయి. ఈ కోవలోనే విద్యార్థులు తమ పాఠ్యాంశాల అభ్యాసంతో పాటు తమలో దాగి ఉన్న కొంగ్రొత్త ఆలోచనలకు సాంకేతికతను జోడించి వినూత్న ప్రాజెక్టులను ఆవిష్కరిస్తున్నారు. వీరికి తోడుగా విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల్లోని నిపుణులు ఔత్సాహిక విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టి, వాటిపై అవగాహన కల్పిస్తూ వారిలో స్ఫూర్తిని కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో నవమ్, అగస్త్య, ఎస్‌సీఈఆర్‌టీ సంస్థల ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమాలను టి–సాట్ వేదికగా ప్రసారం చేస్తూ రాష్ట్రంలోని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. గతవారం జరిగిన కార్యక్రమాలలో పల్లెసృజన అధ్యక్షులు బ్రిగేడియర్ పి గణేషం మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సృజనాత్మకతను, సాంప్రదాయ పద్ధతులను బయటకు తీసి పదిమందికి పంచుతున్నామని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా రోజువారి అవసరాలకు ఏవిధంగా ఖర్చు పెట్టాలి, వేటికి ప్రాధాన్యం ఇవ్వాలి మొదలైన విషయాలపై డిగ్రీ విద్యార్థిణులు హిరణ్మయి, మానస అవగాహన కల్పించారు.


"పనిలో ప్రతిసారీ సంతోషం లభించకపోవచ్చు కానీ పని అన్నది లేకపోతే అసలు సంతోషమనేదే ఉండదు" –

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు – జులై 09

- బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ స్థాపించబడింది – 1875
- చిత్ర దర్శకుడు కె. బాలచందర్ జన్మదినం – 1930
- బెర్లిన్‌లో జరిగిన ఫిఫా ప్రపంచ కప్‌లో ఇటలీ విజయం సాధించింది – 2006
- అర్జెంటీనా జాతీయ దినోత్సవం – 1816
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు వెంకటపతి రాజు పుట్టినరోజు – 1969
- భారత వన్యప్రాణి బోర్డు, పులి ని జాతీయ జంతువు గా ప్రకటించింది – 1969
- తెలుగు సినిమా నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు జననం – 1927
- శాస్త్రీయ సంగీత, సినీ గాయకుడు ఉన్ని కృష్ణన్ పుట్టినరోజు – 1966

## కరెంట్ అఫైర్స్: జూలై 2025 – ముఖ్యమైన తేదీలు




టి-సాట్ నెట్వర్క్ ఈవారం ప్రసారం చేసిన కరెంట్ అఫైర్స్ కార్యక్రమాల్లో తేదీలు ప్రాముఖ్యత అనేది ఒకటి, జూలై మాసంలో నిర్వహించబడే వివిధ దినోత్సవాల వివరాలు ఇందులో ఉంటాయి. ప్రఖ్యాత వైద్యులు డా.బిధాన్ చంద్ర రాయ్ గౌరవార్థం నిర్వహించే జాతీయ వైద్యుల దినోత్సవం ప్రత్యేకతలతో పాటు ఈ సంవత్సరం ఏ థీమ్ తో దాన్ని నిర్వహిస్తున్నారో ఇందులో వివరించారు, అలాగే అంతర్జాతీయ సహకార దినోత్సవం ఎప్పుడు, ఈ సంవత్సరం దానికి సంబందించిన ముఖ్యాంశాలేంటి, జూలై 11కు సంబందించిన ప్రాముఖ్యతను ఎప్పుడు నిర్ణయించారు, ఎందుకు, ప్రపంచంలోని యువత నైపుణ్యాల గురించిన రోజేంటి, అంతర్జాతీయ న్యాయ దినోత్సవం ఎప్పుడు, భారతీయులకు చిరస్మరణీయమైన కార్గిల్ విజయ్ దివస్ ను నిర్వహించే జూలై 26 వివరాలు, పులులకు కేటాయించిన అంతర్జాతీయ రోజేంటి వంటి అంశాల్ని పోటీపరీక్షల కోణంలో ఇందులో తెలుసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు – జులై 10

- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు సునీల్ మనోహర్ గవాస్కర్ పుట్టినరోజు – 1949
- ప్రముఖ రంగస్థల నటుడు పీసపాటి నరసింహమూర్తి జననం – 1920
- మహిళల కోసం మొదటి ఎన్‌సిసి కళాశాల గ్వాలియర్‌లో ప్రారంభించబడింది – 1965
- భారత దేశములో తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ అమరేశ్వరి జననం – 1928
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పుట్టినరోజు – 1951
- తెలుగు సినిమా నటుడు కోట శ్రీనివాసరావు పుట్టినరోజు – 1942

“మంచి పని చేస్తే దాని ఫలితం ఎప్పటికైనా వచ్చి తీరుతుంది” – ఎమర్సన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# ఔత్సాహిక నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ సమాచారం

## ఉద్యోగాలు :

- బెంగళూరు–సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో డిజైన్ ఇంజినీర్, సీనియర్ డిజైన్ ఇంజినీర్, టెక్నికల్ మేనేజర్ తదితర పోస్టులు
- గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ లో జూనియర్ సూపర్ వైజర్, టెక్నికల్ అసిస్టెంట్, నర్స్, వెల్డర్ తదితర పోస్టులు
- నాగపూర్ – విశ్వేశ్వరయ్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గ్రేడ్–1,2 అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర పోస్టులు
- ముంబై– రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ లో ఆపరేటర్, జూనియర్ ఫైర్ మ్యాన్, టెక్నీషియన్ పోస్టులు
- విశాఖపట్నం – హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ లో మేనేజర్, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్, కన్సల్టెంట్, సీనియర్ కన్సల్టెంట్ పోస్టులు
- హెచ్.పి.సి.ఎల్ – రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ లో జూనియర్ ఎగ్జిక్యూటివ్, ఇంజినీర్, సీనియర్ మేనేజర్ పోస్టులు
- నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, జనరల్ మేనేజర్ పోస్టులు
- హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, ఎలక్ట్రికల్ ఇంజినీర్, సీఏ ఆఫీసర్ తదితర పోస్టులు
- ఇండియన్ నేవీ – సివిల్ పోస్టుల భర్తీకి ఇండియన్ నేవీ సివిలియన్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రకటన విడుదల
- ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ లో సైంటిస్ట్/ఇంజినీర్ పోస్టులు
- బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్ లో సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులు
- వడోదర– బ్యాంక్ ఆఫ్ బరోడాలో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల. మొత్తం ఖాళీలు – 2500, చివరి తేదీ: జూలై 24,
- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డులో గ్రేడ్–1 సిగ్నల్ టెక్నీషియన్, గ్రేడ్–3 టెక్నీషియన్ పోస్టులు
- కాన్పూర్ – అడ్వాన్స్డ్ వెపన్స్ అండ్ ఎక్విప్ మెంట్ ఇండియా లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్, కన్సల్టెంట్, కంపెనీ సెక్రటరీ తదితర పోస్టులు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లీగల్ ఆఫీసర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- ఇండియన్ కోస్ట్ గార్డ్ లో అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులు
- నేషనల్ హౌసింగ్ బ్యాంక్ లో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ రిస్క్ ఆఫీసర్, సీనియర్ టాక్స్ ఆఫీసర్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు – జులై 11

- ప్రపంచ జనాభా దినోత్సవం
- భీష్మ సాహ్ని (హిందీ రచయిత) మరణం – 2003
- ముంబై సబర్బన్ రైలు ఏడు సీరియల్ బాంబు పేలుళ్లలో 181 మంది మరణించారు – 2006
- ప్రముఖ తెలుగు మరియు తమిళ సినీ సంగీత దర్శకుడు మణిశర్మ పుట్టినరోజు – 1964
- ప్రముఖ రంగస్థల నటుడు, తెలుగు సినీ నటుడు సి.యస్.ఆర్. ఆంజనేయులు జననం – 1907
- తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవం
- హైదరాబాదుకు చెందిన ఇంజనీరు అలీ నవాజ్ జంగ్ బహదూర్ జననం – 1877
- తెలుగు సినీ నటుడు శ్రీధర్ వర్ధంతి - 2007

### ఆరోగ్యమిత్ర: శిశువులకు తల్లిపాలే మొదటి ఔషధమా?



బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించడం వలన తల్లీబిడ్డకు శ్రేయస్కరమని, చాలా ప్రయోజనాలు ఉన్నాయని, నియోనటాలజీ క్లినికల్ డైరక్టర్, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ సి. అపర్ణ అన్నారు. ప్రతీ శుక్రవారం టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం “శిశువులకు తల్లిపాలే మొదటి ఔషధమా?” అనే అంశంపై డాక్టర్ సి. అపర్ణ మాట్లాడుతూ చాలా హాస్పిటల్స్ లో డెలివరీ అయిన తరువాత వేరువేరుగా తల్లీబిడ్డలను ఉంచడం అనే పద్ధతి మంచిది కాదని అన్నారు. రెండు నుంచి నాలుగు రోజుల వరకు వచ్చే తల్లిపాలు దివ్యౌషధంగా పనిచేస్తుందని, ముఖ్యంగా ప్రొటీన్స్ లభించడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అలాగే రోజులో ఎనిమిది నుంచి పన్నెండు సార్లు తల్లిపాలు పట్టాలని పేర్కొన్నారు. ఆరు మాసాల అనంతరం తల్లిపాలతో పాటు బిడ్డకు అనుబంధ ఆహారం ఇవ్వాలని అన్నారు. అలాగే పిల్లల పెరుగుదలకు ఈ అనుబంధ ఆహారం ఎంత వరకు అవసరమవుతాయో సమగ్రంగా వివరించారు.

## చరిత్రలో ఈ రోజు – జులై 12

- మొట్టమొదటి తెలుగు విజ్ఞాన సర్వస్వం నిర్మాత కొమర్రాజు వెంకట లక్ష్మణరావు మరణం – 1923
- మలాలా రోజు
- నాబార్డ్ పునాది రోజు – 1982
- మనోహర్ మల్గావ్కర్ (భారతీయ నవలా రచయిత) జయంతి – 1913
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు సంజయ్ మంజ్రేకర్ పుట్టినరోజు – 1965
- టేబుల్ టెన్నిస్ ఆటగాడు ఆచంట శరత్ కమల్ పుట్టినరోజు – 1982
- కర్నూలు గత నవాబ్ గులామ్ రసూల్ రసూల్ ఖాన్ మరణం - 1840

“ఆత్మ విశ్వాసం ఉంటే చాలు కోల్పోయిన వాటన్నింటిని తిరిగి సంపాదించుకోవచ్చు” – స్వామి వివేకానంద

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET



## రైతుమిత్ర: వానాకాలంలో కూరగాయల సాగు – సూచనలు

శీతాకాలంలో పండించే క్యారెట్, బీట్ రూట్, క్యాబేజీ, కాలీఫ్లవర్ కాకుండా మిగిలిన కూరగాయలు, ఆకుకూరలు వానాకాలంలో పండించవచ్చని వ్యవసాయ నిపుణులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇ. రాంబాబు తెలియజేశారు. ఈ వారం టి – సాట్ నెట్వర్క్ నిర్వహించే వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని సాగుకు అనువైన నేల తయారీ, విత్తన రకాల ఎంపిక పై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. వానాకాలంలో పండించే కూరగాయల సాగులో వచ్చే తెగుళ్లు, కీటకాల నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, సస్యరక్షణ, కూరగాయల మధ్య వరుస క్రమం, నీటి యాజమాన్యం పద్ధతులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అలాగే కూరగాయల నారు పెంపకంలో తగిన పద్ధతులను పాటించడం, సరైన రసాయన ఎరువులను ఎంచుకోవడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.

## చరిత్రలో ఈ రోజు – జులై 13

- కేసర్బాయి కేర్కర్ (భారతీయ శాస్త్రీయ గాయకురాలు ) జన్మదినం – 1892
- ఆంగ్లేయుల అంతర్యుద్ధం – 1643
- క్రీ.పూ. 100 : రోమన్ నియంత జూలియస్ సీజర్ జననం – (BC 100)
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఉత్పల్ చటర్జీ పుట్టినరోజు – 1964
- లార్డ్స్ లో 325 పరుగులను విజయవంతంగా ఛేజ్ చేసి నాట్‌వెస్ట్ ట్రోఫీలో భారత్ ఇంగ్లాండ్‌ను ఓడించింది – 2002





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

జూలై 14th Rythumithra

04:00PM – 05:00PM

జూలై 15th Horticulture

04:00PM – 05:00PM

జూలై 16th Saagu Chattalu

04:00PM – 05:00PM

జూలై 18th Aarogya Mithra

04:00PM – 05:00PM

జూలై 19th Vyavasayam

04:00PM – 05:00PM

జూలై 20th Spoorthy

11:00AM – 12:00PM



"పతనానికి కారణమైన సోమరితనాన్ని విడచి నేర్చుకునేవారు ఎప్పుడూ ఉన్నతంగానే ఉంటారు" – రామకృష్ణ పరమహంస

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
| --- | --- |
| జూలై 14 నుంచి జూలై 20 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>జూలై 17th MANO MITHRA<br>04:00PM – 05:00PM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు RRB GROUP-D<br>05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM | జూలై 14 నుంచి జూలై 20 వరకు RRB GROUP-D<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు SIET<br>10:00AM - 10:30AM 10:30PM - 11:00PM<br>12:30PM – 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM<br>04:10PM – 04:40PM<br>జూలై 20th AAROGYAMITHRA 11:00AM – 12:00PM<br>జూలై 20th MANOMITHRA 12:00PM – 01:00PM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు DR. BROAU<br>01:00PM – 01:55PM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM<br>జూలై 14 నుంచి జూలై 20 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>జూలై 14th Spoorthy<br>06:30PM – 07:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe
https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook
https://www.facebook.com/tsatnetwork
Follow us on X
https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

SRI BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT NETWORK, DEPARTMENT OF IT E&C, GOVERNMENT OF TELANGANA STATE